## టెన్త్, ఇంటర్ విద్యార్ధులకు పరీక్ష ఉపకరణాలు పంపిణి

**కావలిరూరల్, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :** కావలిపట్టణంలోని శ్రీసాయి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో కావలి ముసునూరులోగల కస్తూరిదేవి కళాశాలనందు శనివారం టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్ధులకు విద్యాసామాగ్రి ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు, షార్పనర్స్, ఎరైజర్స్, స్కేల్స్, హాల్‌టికెట్ పౌచ్‌లు అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పేద విద్యార్ధులను ప్రోత్సహిస్తూ శ్రీసాయి చారిటబుల్‌ట్రస్ట్ సహకారంతో వారిని ఉత్సాహపరుస్తూ నూతన పరిక్ష సామాగ్రిని అందచేయడం అభినందనీయమని తెలియచేశారు. శ్రీసాయి చారిటబుల్‌ట్రస్ట్ ఛైర్మన్ పొన్నగంటి మాధవి మాట్లాడారు. అమెరికాకు చెందిన చల్లగొళ్ల కృష్ణకుమార్, మాధురి దంపతుల సహకారంతో పేదవిద్యార్ధులకు పరీక్ష ఉపకరణాలు అందచేయడం జరిగిందని తెలియచేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలికొండ శారద ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మంజుల, హెప్సి సైమన్, ప్రవీణ, రాజేశ్వరి, వరలక్ష్మి, శ్రీసాయి చారిటబుల్‌ట్రస్ట్ సభ్యులు అళహరి పద్మావతి, విద్యార్ధులు పాల్గొన్నారు.

## అప్కాస్ రద్దును ప్రభుత్వం విరమించుకోవాలి

**కావలిరూరల్, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అప్కాస్ రద్దుచేయాలనే ఆలోచన విరమించుకోవాలని సిఐటియు గౌరవ అధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య తెలియచేశారు. రాష్ట్ర సిఐటియు పిలుపులోభాగంగా శనివారం పట్టణంలోని ఒకటవ, నాల్గవ డివిజన్ మస్టర్ పాయింట్లవద్ద మున్సిపల్ కార్మికులు నిరసన తెలియచేశారు. ఈ సందర్భంగా సంఘం గౌరవఅధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అప్కాస్‌ను రద్దుచేసి ప్రైవేటు ఏజెన్సీలకు కార్మికులను అప్పచెప్పాలని చూస్తున్నదని ఈ విధానాన్ని సిఐటియు వ్యతిరేకిస్తున్నదని తెలియచేశారు. ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా కార్మికులకు, ప్రజలకు ఎన్నోహామీలను ఇవ్వడం జరిగిందని తెలియచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గెలిస్తే కార్మికులను పర్మినెంట్‌చేస్తారని కార్మికులు భావించి ఓట్లువేశారని తెలియచేశారు. అధికారంలోకి వచ్చినతర్వాత పర్మినెంట్ చేయకపోగా ఉన్న అప్కాస్‌ను రద్దుచేస్తున్నామని చెప్పడంతో కార్మికులు భయాందోళనలకు గురై అభద్రతకు లోనవుతున్నారని తెలియచేశారు. రాష్ట్రప్రభుత్వం మున్సిపల్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కృష్ణమోహన్, యూనియన్ నాయకులు తురక శీనయ్య, కె.బాబు, బిడదల మహేష్, ఒంగోలు రమేష్, ఎం. పోలయ్య, పరుసు చిన్నమ్మ, లేటు రాజ్యలక్ష్మి, జ్యోతి, కార్మికులు పాల్గొన్నారు.

## వంగల్ల చిన్నా పార్ధివదేహానికి నివాళులర్పించిన పర్వత రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**నెల్లూరు నగరం 7వ డివిజన్ కాలనీ సెంటర్‌లో వైసిపి నాయకులు వంగల్ల ఆనంద్ (సన్ని), తండ్రి చిన్నా పార్థివదేహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చిన్నా పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్ రెడ్డి, భగవంతుని ప్రార్ధించారు. ఆ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి భగవంతుడిని ప్రార్ధించారు.

## నూతన గృహప్రవేశనికి హాజరైన పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** నెల్లూరు నగరం సర్వేపల్లి కాలువ కట్ట ప్రాంతలో వైసిపి నాయకులు అడపా శ్రీధర్ గృహప్రవేశ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్ చార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్బ ంగా గృహప్రవేశం చేసిన దంపతులకు చంద్రశేఖర్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. అనం తరం స్థానిక నాయకులను చంద్రశేఖర్ రెడ్డి కలు సుకొని పలు విషయాలపై చర్చించారు.

## 117 మందికి కంటి వైద్య పరీక్షలు



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ఇందు కూరుపేట మండలం జగదే విపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జిల్లా పరిష త్ హైస్కూల్ ఆదె మ్మ సత్రం నందు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాత, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ శార్వాణి ఆదేశాలతో విద్యార్ధులకు 117 మందికి కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించి 11మందికి కంటి సంబంధిత సమస్యలు గుర్తించి వారికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్ కుమార్‌చే కంటి అద్దాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా మంచి పోషక విలువలు కలిగిన ఆకు కూరలు, కూరగాయాలు, పండ్లు తినాలని తద్వారా కంటి సంబంధిత సమస్యలు రాకుండా ఉంటాయని, కంటి సంబంధిత సమస్యలు గుర్తించేందుకు ఆప్తమాలిక్ ఆఫీసర్ శశకళ కంటి సంబంధిత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకరరావు, ఇన్‌ఛార్జీ హెడ్‌మాస్టర్ ఎం.సుబ్బయ్య, ఉపాధ్యాయులు జి.శేఖర్, కే.రేణుక, కే.శారద, హెల్త్ అసిస్టెంట్ మాధవ, సచివాలయం హెల్త్ సెక్రటరీ ధనలక్ష్మి, సీఆర్పీ కల్పన, ఉపాధ్యాయేతర సిబ్బంది, ఆశా వాలంటీర్ సుబ్బలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## మాలకొండ ఆదాయం రూ.8.6లక్షలు

**వలేటివారిపాలెం ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** మండలంలోని మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం పలువురు భక్తులు దర్శించి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. తద్వారా సా ్వమివారికి రూ.8,68,673ల మేర ఆదాయం సమకూరింది. అష్టోత్తర పూజల వలన రూ.6,700లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.18,680లు,వివాహాలు వలన రూ.4,000లు, తలనీలాలు టిక్కెట్లు వలన రూ.27,700లు,వాహన పూజల వలన రూ.1,960లు,ప్రత్యేకదర్శనం రూ.2.03,700లు, స్ధలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.880లు,రూముల అద్దెలు వలన.27,200లు, కవర్లు అమ్మకం వలన రూ.5,100లు,అన్నదానం నిమిత్తం రూ.3,95,211లు, లడ్డుప్ర సాదం అమ్మకాల వలన రూ.1,76,510లు విరాళాలు రూ.1,032లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

## జేబీఆర్‌లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు




**కోవూరు,ఫిబ్రవరి 22ప్రభాతవార్త :** కోవూరులోని జెట్టి బలరామిరెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం వార్షికోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి అనేది విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమని, ఈ సమయంలోనే వారు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్య రూపకాలు సభను అలరించాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## కలువాయి ఎంపిడిఓగా భవానీ



**కలువాయి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** కలువాయి మండల అభివృద్ధి అధికారిణిగా ఎం.భవానీ శనివారం ఎంపిడిఒ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాపూరు ఎంపిడిఒ గా ఉన్న భవానీ కలువాయి ఇన్‌చార్జి ఎంపిడిఒగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె మాట్లాడుతు మండల అభివృద్ధికి సంబందించి చిత్తశుద్ధితో పనిచేస్తానని అదే విధంగా మండలంలో సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఆమె అన్నారు. కార్యాలయ సిబ్బంది ఈ సందర్బంగా ఆమె అభినందనలు తెలిపారు.

## సిద్దేశ్వర ముఖద్వారాన్ని ప్రారంభించన ఎమ్మేల్యే



**సీతారామపురం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని పోలంగారి పల్లి గ్రామంలో ఘటిక సిద్దేశ్వరం ఆలయానికి వెళ్ళే రహదారికి కోమరిశెట్టి వెంకట సుబ్బారావు,సుబ్బరత్నమ్మ దంపతులచే షుమారు 30లక్షల రూపాయా ఖర్చుతో ఘటిక సిద్దేశ్వర ముఖ ద్వారాన్ని శనివారం ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ చేతులు మీదుగా ప్రారంబించారు.కాకర్ల సురేష్‌కి ముందుగా స్ధానిక నాయకులు ,అర్చకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం అత్యంత భక్తి శ్రద్దలతో అర్చకుల మంత్రోచ్చరణ నడుమ ముఖద్వారాన్ని ప్రారంబించారు. అనంతరం ఆయన మాట్లాడుతు ముఖద్వారం అద్బుతంగా నిర్మించారని ఈ రహదారికి శోభ ఉట్టి పడుతుందని అన్నారు. భక్తి భావంతో ఇటు వంటి కార్యక్రమాలు చేసేవారికి ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. ఇష్టకామేశ్వరీ ఘటిక సిద్దేశ్వర సమేత స్వామి వారి ఆలయానికి వెళ్ళేందుకు భక్తులు కూడా రహదారి సౌకర్య వంతంగా ఉంటుందని అన్నారు. ఘటిక సిద్దిశ్వరీ ఆలయం ఉదయగిరి కోటతో కలిపి పర్యాటక రంగంగా అభివృద్ది చేస్తామని తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నియోజకర్గంలో 22 వాటర్‌ప్లాంట్‌లను త్వరలో ప్రారంబిస్తామని తెలిపారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్‌పి చైర్‌పర్సన్ పొన్నుబోయిన చెంచలబాబు యాదవ్,రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి, మండల కన్వీనర్ కప్పా ప్రభాకర్‌రాజు,మాజీ జడ్‌పిటిసి కలివెల జ్యోతి, ఎడమ ప్రవీణ్ ముత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగళశెట్టి వెంకటేశ్వర్లు, గాజుల పల్లి చంద్రారెడ్డి,పిడుగు రమేష్, సింగలా నాగేష్,కరుణాకర్‌రెడ్డి,సర్పంచ్‌లు వెంకటసుబ్బయ్య,ఆదెయ్య,రామచంద్రయ్య, తదితరులు పాల్గోన్నారు.

## వాటర్ ట్యాంకు నిర్మాణం వద్దంటు ప్రజల నిరసన



**బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని గాంధీనగర్‌లో నగర పంచాయితీ స్ధలాన్ని పబ్లిక్ హెల్త్ ఈఈ గిరిదర్ వాటర్ ట్యాంకు నిర్మించేందుకు పరిశీలించారు. విషయం తెలుసుకున్న స్ధానికులు వాటర్ ట్యాంకు నిర్మాణానికి తాము ఒప్పుకోమని అధికారులతో తేల్చి చెప్పారు. వాటర్ ట్యాంకు నిర్మాణానికి నగర పంచాయితీ కౌన్సిల్ తీర్మానించిందని అందుకే తాము స్ధలాన్ని స్ధల పరిశీలనకు వచ్చామని అధికారులు స్ధానికులకు తెలిపారు.ఈ సందర్బంగా స్ధానికులు మాట్లాడుతు ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పార్కు నిర్మాణం చేపడతారని తమకు హామి ఇచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వంలోనే పార్కు నిర్మాణానికి స్ధలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఆస్ధలంలో పార్కు నిర్మాణం చేపడితే ఎంతో మందికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. వాటర్ ట్యాంకు నిర్మాణం చేయుద్దని డిమాండ్ చేశారు. దీనిపై ఎమ్మేల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్పందించి పార్కు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని స్ధానిక ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సీ సభ్యులకు వడ్డీ లేని రుణాలు



**నెల్లూరుసిటీ,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి అనుసు చిత్ జాతి అభ్యుదయ యోజన కింద పొదుపు గ్రూపుల్లోని ఎస్సీ సభ్యులకు వడ్డీ లేని రుణాలను శనివారం పంపిణీ చేసిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి ఒక్కో యూనిట్ విలువ రూ.2 లక్షలు, 10 శాతం లబ్ధిదారుల వాటా, రూ.50 వేలు సబ్సిడీ..ఏ యూనిట్ అయినా పెట్టుకునే అవకాశం కల్పించారు. ప్రతి మండలంలో మూడు గ్రూపులకు రుణాల మంజూరు చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఎస్సీ, బీసీ కార్పొరేషన్లతో పాటు ఐటీడీఏలను అలంకారప్రాయంగా మిగిల్చారు. ప్రభుత్వ శాఖలతో పాటు పథకాలను మూలనపెట్టి జగన్ రెడ్డి ఈ రోజు ఫలితం అనుభవిస్తున్నాడన్నారు. టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని కార్పొరేషన్ల పరిధిలో సబ్సిడీ లోన్ల పంపిణీ తిరిగి ప్రారంభమైంది. ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలన్నీ తిరిగి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచిస్తున్నామని తెలిపారు.

## ధాన్యం రైతులు నష్టపోకుండా చూడండి



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** కలెక్టర్ కార్యాల యంలో శనివారం రాష్ట్ర పౌరసరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మరియు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిలకు బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ విజ్ఞప్తి చేశారు. రైతు సేవ కేంద్రంలో తేమతో సంబంధం లేకుండా దాన్ని సేకరించాలని కోరారు. సేకరించిన ధాన్యాన్ని మిల్లులలో అన్లోడింగ్ అయ్యే వరకు సివిల్ సప్లై అధికారులు బాధ్యత తీసుకోవాలని మంత్రులకు రమేష్ విజ్ఞప్తి చేశారు. 17 శాతం తేమ దాటిన తర్వాత 18 శాతానికి వందకు ఒక కేజీ చొప్పున 22 శాతం వరకు 5 కేజీలుచొప్పున రైతులు వద్ద తీసుకోవాలని అటువంటి పద్ధతి గతంలో ప్రభుత్వం అనుసరించిందని అప్పుడు రైతులు లాభపడ్డారని రమేష్ సూచించారు. నెల్లూరు జిల్లాలో చెరువులు వాగులు పోరంబోకుల కింద కనీసం ..లక్ష ఎకరాలకు పైగా అనధికారిక వరి పైరు సాగు చేసి ఉన్నారు ఈ పంటను ఈ క్రాప్‌లో నమోదు చేయలేదు లక్ష ఎకరాలలో రైతుల నష్టపోకుండా వారికి కూడా ఆర్ఎస్కేల ద్వారా ధాన్యం సేకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. నెల్లూరు జిల్లాలో రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ గతంలో రైతులకు చెందాల్సిన హమాలీ కూలీల చార్జీలు రవాణా చార్జీలులో ఎనిమిది వందల కోట్ల రూపాయలకు పైగా అవినీతి జరిగింది. ఆ అవినీతిని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం రైతులు నష్టపోకుండా రవాణా చార్జీలు హమాలీ చార్జీలు నేరుగా రైతుల అకౌంట్లో పడే విధంగా చర్యలు తీసుకోవాలని రమేష్ విజ్ఞప్తి చేశారు.

## ధాన్యానికి మద్దతు ధర సాధించుకునేందుకు కలెక్టరేట్ వద్ద ధర్నా



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** శనివారం కలెక్టరేట్ ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. చలో నెల్లూరు ధాన్యానికి మద్దతు ధర సాధించుకునేందుకు అని నెల్లూరు ఏబీఎన్ కాంపౌండ్ నుండి కలెక్టరే ట్ వద్దకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ఎదుట రైతులు కవులు, రైతులు, కార్మికులు వచ్చి ధర్నా నిర్వహించారు. అనంతరం సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహ ర్‌కి వినతి పత్రం అందించారు కేంద్రం ప్రకటించిన కనీసం మద్దతు ధరకు బోనస్ 500 రూపాయలను మన రాష్ట్రప్రభుత్వం ఇవ్వాలి అని జిల్లాలో పండిన ధాన్యం మొత్తం రివాల్వింగ్ ఫండ్ నుండి రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేయాలి ని డిమాండ్ చేసారు. జిల్లాల పండిన వరి ధాన్యం మొత్తం రాష్ట్ర ప్రభుత్వమే కనీసం మద్దతు ధరకు కొనుగోలు చేయాలి కార్డు లేని వాస్తవ కౌలు రైతులు ఈ క్రోప్ నమోదు కానీ రైతుల ధాన్యం అమ్ముకోవడానికి ఏర్పాటు, కొనుగోలు కేంద్రం నుండి మిల్లర్లకు ధాన్యాన్ని రైతులు తీసుకుపోయే విధానాన్ని స్వస్తి చెప్పాలి, తేమ మట్టి పెళ్ళలు తాలు ఉన్నాయని సాకుతో ఎక్కువ తరుగు తీసుకుంటున్న మిల్లర్ల ఆగడాలు అరగట్టాలి, చాలినన్ని గోతాలు అందుబాటులో ఉంచాలి, రైతులకు బకాయిలు ఉన్న ట్రాన్స్పోర్ట్ ఖర్చులు గోతలు బిల్లులు వెంటనే చెల్లించాలి ఏ ఏ గ్రామాలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేశారా మండల కేంద్రంలో ప్రకటించాలి అని ఏపీ రైతు సంఘం, ఏపీ కౌలు రైతుల సంఘం, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు డిమాండ్ చేసారు.

## బొప్పరాజుని కలిసిన గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** శనివారం నెల్లూరు నగరానికి విచ్చేసిన ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర అధ్య క్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లుని ఇంజ నీరి ంగ్ రాష్ట్ర అధ్యక్షులు కుమార్ రెడ్డి ఆధ్వ ర్యంలో మర్యాదపూర్వకంగా ,పినాకిని అతిథి గృహంలో కలిసి నెల్లూరు జిల్లా సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ సందర్భంగా గ్రామస్థాయిలో వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను బొప్పరాజుకి విన్నవించుకోవడం జరిగింది. వారి సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయమని కోరుచూ విజ్ఞాపన పత్రాన్ని వెంకటేశ్వర్లు అందజేయడం జరిగింది. బొప్పరాజు నాయకత్వంలో వారి సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో వారు వున్నారని తెలియపరచారు. ఈ కార్యక్రమంలో ఏపీజేఏస్ అమరావతి రాష్ట్ర అధ్యక్షులు బొప్ప రాజు వెంకటేశ్వర్లు, పోలీస్ ఆఫీసర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు, డ్రైవర్ల రాష్ట్ర సంఘం అధ్యక్షులు సంసాని శ్రీనివాసరావు, 4వ క్లాస్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు, జిల్లా చైర్మన్ అల్లంపాటి పెంచలరెడ్డి, జిల్లా సెక్రెటరీ ఓ.వి ప్రసాద్‌తో పాటు జిల్లాలోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## వేరుశెనగపంటపైన రైతులకు అవగాహన



**బిట్రగుంట ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:** బోగోలు మండలం తాళ్లూరు గ్రామంలో శనివారం జాతీయ ఆహారభద్రత చట్టంలో భాగంగా నూనెగింజలపథకం లో భాగంగా వేరుశెనగ పంట పండించే రైతులుకు సలహాలు, సూచనలు వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు, ఉన్నతదికారులు తెలియజేసారు. జిల్లా మానవవ నరులకేంద్రం జిల్లా వ్యవసాయసహాయసంచాలకులు మారుతిదేవి,శాస్త్రవేత్తలు ఓబయ్య,ప్రసన్నరాజేష్, గీతకుమారి రైతు లకు అవగాహన కలిగించారు. మండలవ్యవసాయశాఖధికారిని విజయలక్ష్మి మాట్లాడుతూ రైతులు ఈక్రాప్, విశిష్టసంఖ్య కోసం తప్పనిసరిగా నమోదు చేసుకోవాలన్నారు.

## ఎంఈఓలతో ఎమ్మెల్యే సోమిరెడ్డి సమీక్ష



**నెల్లూరు,ఫిబ్రవరి22 ప్రభాతవార్త-విద్య :** సర్వేపల్లి నియోజకవర్గంలోని ఎంఈఓలతో మాజీమంత్రి , ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నగరంలోని స్ధానిక ఆర్అండ్‌బి అతిథి గృహంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్బ ంగా ఆయన మాట్లాడుతు గత వైకాపా పాలనలో విద్యా వ్యవస్ధతను సమూలంగా నాశనం చేశారన్నారు. ప్రాధమిక పాఠశాలల్లోని 3,4,5 తరగతులను హైస్కూల్‌లో విలీనం చేసి గందరగోళానికి తెరలేపారాన్నరు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మంత్రి నారాలోకేష్ సాదర్యంలో విద్యా వ్యవస్ధను పునఃనిర్మిస్తున్నామని, మోడల్ ప్రైమరీ స్కూల్ల ఏర్పాటు, 1,2 తరగతులకు ఫౌండేషన్ స్కూల్స్, ఇద్దరు అద్యాపకులు ఏర్పాటు తదితర అంశాలను ప్రవేశపెట్టనున్నామన్నారు. మెడల్స్ స్కూల్స్‌లో ఐదుగురు ఉపాధ్యాయులతో విద్యా ప్రమాణాలు మెరుగు అవుతాయన్నారు. బడి దూరమైన చిన్నారులకు రవానా ఖర్చుల కోసం రూ.600 అందిచనుందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు పటిష్ట బందోబస్తు



**నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం టిడిపి సీనియర్ నేత బీద రవిచంద్ర కుమారుడి వివాహ కార్యక్రమానికి వస్తున్న నేపథ్యంలో పూర్తిస్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ జి కృష్ణ కాంత్ స్పష్టం చేశారు. సీఎం జిల్లా పర్యటన పురస్కరించుకొని అధికారులు, సిబ్బందికి శనివారం బ్రీఫింగ్ నిర్వహించిన అనంతరం ఎస్పీ స్వయంగా ట్రయల్ రన్ నిర్వహించారు. స్థానిక వి పి ఆర్ కన్వెన్షన్ హాల్ నందు పోలీసు అధికారులు, సిబ్బందికి పూర్తి స్థాయి బందోబస్త్ ను మ్యాప్ ద్వారా క్షుణ్ణంగా వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ 900 మంది పోలీస్ అధికారులతో పకడ్బందీగా కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. గత వారం కందుకూరులో సీఎం పర్యటనలో బందోబస్తు బాగా చేసారని, ప్రతి ఒక్కరినీ అభినందించారు. అదే ఉత్సాహంతో అప్రమత్తంగా ఉండి ఈ పర్యటనను కూడా విజయవంతం చేయాలని సూచించారు. ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి వస్తున్నందువలన ఎవరికీ ఇబ్బంది లేకుండా, సున్నితంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ సమస్య లేకుండా, పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలుపుకునేలా చూడాలన్నారు. ప్రధాన కూడళ్ళలో మూవబుల్ బ్యారికేట్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అందరూ సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్ పోర్ట్‌లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలల్లో వారు తప్పక హాజరుగా వుండాలని, ఎవరైనా గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. వివిఐపి కాన్వాయ్, కంటిన్ జెంట్ ప్లాన్ తో పాటు బందోబస్త్ కూర్పు చేసి, ప్రధానంగా పార్కింగ్, ట్రాఫిక్ కాంపోనెంట్‌తో పాటు అన్ని సెక్టార్ లు మరియు రూట్, రూఫ్ టాప్ బందోబస్త్ లు పటిష్టం చేయడం జరిగిందని, కల్వర్ట్ చెకింగ్, బాంబ్ మరియు డాగ్ స్క్వాడ్‌లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్.ఒ.పి కూంబింగ్ లు క్షుణ్ణంగా నిర్వహించాలని, వాహనాల కదలికలు పూర్తిగా నిరోధించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ మాన్ ప్యాక్ ను గమనిస్తూ ఉండాలని, అందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించనున్న అన్నీ ప్రదేశాలలో పూర్తి స్థాయి కాన్వాయి ట్రయిల్ రన్ నిర్వహించారు. ఈ బ్రీఫింగ్ కార్యక్రమంలో అడిషనల్ యస్.పి.(ఎఆర్) ముని రాజ, ఇంటిలిజెన్స్ అడిషనల్ యస్.పి. క్రిష్ణారావు,, డి.యస్.పి. లు, ఇన్స్పెక్టర్ లు, ట్రాఫిక్, ఆర్ఐ సబ్ ఇన్స్పెక్టర్స్, దీవీబి స్క్వాడ్స్, బిడి టీమ్స్, స్పెషల్ పార్టీలు, హోం గార్డ్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## శివలింగాన్ని ఆభారణంలా చుట్టుకున్న నాగేంద్రుడి దివ్యదర్శనం



**మనుబోలు 22 ప్రభాతవార్త :** శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదు అన్నట్టు ఆ పరమశివుడు ఆజ్ఞతో మహాశివరాత్రి సమీపిస్తున్న వేళ నాగేంద్రుడు తెల్లవారుజామున బ్రహ్మ ముహూర్తంలో శివలింగాన్ని చుట్టుకుని ఉండే సంఘటన మనుబోలు మండలం చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన ఉన్న శ్రీ విశ్వనాథ స్వామి ఆలయంలో చోటుచేసుకుంది స్థానిక పూజారి అయినటువంటి గంధల్ల శ్రీనివాసులు ఆలయ ప్రాంగణంలో నిద్రిస్తున్న వేళ చప్పుడు రావడంతో నిద్రలేచి చూడగా అద్భుత దృశ్యంగా నాగేంద్రుడు శివలింగాన్ని ఆభరణంలా చుట్టుకుని ఉండటాన్ని చూశారు ఆ అద్భుతాన్ని చూసిన పూజారి పరవశించిపోయి ఓం నమశ్శివాయ హర హర మహాదేవ శంభో శంకర అంటూ శివనామస్మరణలు చేశారు సుమారు 15 నిమిషాల పాటు ఈ అద్భుత దృశ్యాన్ని ఆ సర్వేశ్వరుడే కల్పించాడని ఎన్నోసార్లు నాగేంద్రుడిని చూశానని కానీ ఇటువంటి అద్భుత దృశ్యాన్ని ఇప్పుడే చూస్తున్నానని ఇది నా జన్మ జన్మల అదృష్టంగా భావిస్తున్నానని తెలియజేశారు

## వీసీగా బాధ్యతలు స్వీకరించిన అల్లం శ్రీనివాసరావు



**వెంకటాచలం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** కాకుటూరు లోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం లో శనివారం ఉదయం 11:44 గంటలకు, విశ్వవిద్యాలయ పరిపాలన భవనం లో ఆచార్య అల్లం శ్రీనివాసరావు గారు, తన కుటుంబ సభ్యులు మరియు గురువుల సమక్షంలో వైస్‌ఛాన్సలర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, ఈ ప్రాంతం విద్య, సంస్కృతి, వ్యవసాయం, పరిశ్రమల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని ఆచార్య అల్లం శ్రీనివాసరావు పేర్కొన్నారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం జిల్లా అభివృద్ధిలో ప్రధాన భూమిక వహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తును మెరుగుపరిచే అత్యుత్తమ విద్యను అందించేందుకు విశ్వవిద్యాలయం నిరంతరం కృషి చేయాలని పేర్కొన్నారు. పరిశోధనలకు ప్రాధాన్యత ఇస్తూ, సమాజానికి ఉపయోగపడే విధంగా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. పరిశ్రమలతో భాగస్వామ్యం పెంపొందించి, విద్యార్థులకు కొత్త అవకాశాలు కల్పించేందుకు విశ్వవిద్యాలయం ముందుకు సాగాలి అని చెప్పారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు పాలకులు, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# బుచ్చి మండలంలో మూత బడ్డ రైసుమిల్లులు సివిల్ సప్లయ్ మంత్రి గారు ఆదుకోండి



**బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**బుచ్చిరెడ్డిపాళెం మండలంలో మూడు పెద్ద రైసు మిల్లులు మూత బడ్డాయి. సివిల్ సప్లయ్ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదుకోవాలని మిల్లర్లు కోరుతున్నారు.మిల్లర్లు నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. సొంత మిల్లర్లు బ్యాంకు గ్యారెంట్ ఇవ్వలేకపోతున్నా పరిస్థితి. ప్రభుత్వం తమపైన జాలి చూపించి సిఎంఆర్‌కి ధాన్యం ఇస్తే మిల్లింగ్ చేసి రైసు ఇవ్వగలమని చెబుతున్నారు. బుచ్చిరెడ్డిపాళెం మండలంలో మూత బడ్డ మిల్లులను ప్రభుత్వమే ఆదుకోవాలని వారు కోరుతున్నారు. జిల్లాలో కొన్ని పెద్ద మిల్లులు నష్టాల ఊబిలో కూరుకొని పోయి మూతబడ్డట్టు తెలుస్తుంది.ఈ మిల్లరు బ్యాంకు గ్యారెంటీ ఇవ్వలేని పరిస్థితి తెలుస్తోంది. ప్రభుత్వం స్పందించి సిఎంఆర్ ధాన్యం ఇస్తే మిల్లింగ్ చేసి రైసు ఇస్తామని చెబుతున్నారు. ఏది ఏమైన ప్పటికి కొంతమంది భారీ పెట్టుబడులు పెట్టి పెద్దపెద్ద మిల్లులు పెట్టుకున్న వారి పరిస్థితి అగమ్య గోచరంగానే వుందని మిల్లర్ల యజమానులు వాపోతున్నారు.

## బలహీనవర్గాల అభివృద్ధి చంద్రన్నతోనే సాధ్యం: ఎమ్మెల్యే



**కావలి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త :** బడుగు, బలహీనవర్గాల అభివృద్ధి రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, దళితులపార్టి తెలుగుదేశంపార్టి అని కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలియచేశారు. కావలి పట్టణంలోని తెలుగుదేశంపార్టి కార్యాలయంనందు శనివారం ప్రధానమంత్రి అనుసుదిత్ జాతి అభ్యుదయ యోజనపథకం ద్వారా పిఎం అజయ్, ఉన్నతరుణాల పంపిణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి, డిఆర్‌డిఏ పిడి నాగరాజకుమారితో కలిసి కావలి నియోజకవర్గంలోని ఎస్‌సి కార్పొరేషన్‌ద్వారా 12 మంది లబ్దిదారులకు 22,05,000 రూపాలయ చెక్కులను అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు. ఎన్‌డిఏ కూటమిప్రభుత్వం అధికారంలోకివచ్చి ఒక సంవత్సరం పూర్తికాకుండానే ఎంతో అభివృద్ధి, సంక్షేమకార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలియచేశారు. ఇప్పటికే కావలి నియోజకవర్గంలో రోడ్లు, డ్రైన్లు నిర్మించడంతోపాటు ముఖ్యమంత్రి సహాయనిధిద్వారా సుమారు కోటిరూపాయలవరకు లబ్దిదారులకు అందచేయడం జరిగిందని తెలియచేశారు. బిసి, కాపు, వైశ్య, పలుఅనుసంధాల ఉపకులాలకు చెందినవారు కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని తెలియచేశారు. వీరందరికి పార్టీలకు, కులమతాలకతీతంగా త్వరలోనే రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలియచేశారు. రామాయపట్నంపోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్‌హార్బర్, దగదర్తి విమానాశ్రయంనుకూడా త్వరలోనే పూర్తిచేసి ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధికల్పించడం జరుగుతుందని తెలియచేశారు. ఈకార్పొరేషన్ రుణాలు పొందిన లబ్దిదారులు నగదును దుర్వినియోగం చేయకుండా అభివృద్ధి చెందేందుకు ఉపయోగించుకోవాలని తెలియచేశారు.జిల్లా డిఆర్‌డిఏ పిడి నాగరాజకుమారి, కావలిరూరల్ మండల అద్యక్షులు ఆవుల రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు ఉప్పాల నారయ్య, తిరివీధి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీలకతీతంగా ప్రతీపేదవాడికి సంక్షేమపథకాలు అందచేయాలి




**కావలి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త** : కావలి నియోజకవర్గంలో పార్టీలుచూడకుండా అర్హత ఉన్న ప్రతీపేదవాడిని గుర్తించి వారికి ఇళ్ల మంజూరు చేయాలని కావలి నియోజవకర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి అధికారులను ఆదేశించడం జరిగింది. కావలి పట్టణంలోని ఆర్‌డిఓ కార్యాలయం సమావేశమందిరంనందు శనివారం ఆర్‌డిఓ వంశీకృష్ణతో కలిసి గృహనిర్మాణప్రగతిపై అధికారులు, సిబ్బందితో ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో ప్రతిపేదవాడికి స్వంత ఇళ్లు కట్టించి ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గృహనిర్మాణప్రగతి పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో జగనన్నకాలనిపేరుతో వైసిపినాయకులు ఎన్నో అవినీతి అరాచకాలకు పాల్పడి అర్హత ఉన్న నిజమైన పేదవాడికి స్వంత ఇల్లులేకుండా మోసంచేశారన్నారు. మన ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతిపేదవాడిని గుర్తించి కులమతాలు, పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల మంజూరుచేయాలని కోరారు. "ఐ లవ్ కావలి" నేను కావలిని ప్రేమిస్తున్నాను అని ప్రతి ఒక్క అధికారి కావలిని ప్రేమించాలని కావలి నియోజకవర్గ అభివృద్ధిలో అధికారులు కీలకపాత్ర పోషించాలని, గృహనిర్మాణంలో పేదప్రజలకు తమవంతు సహకరించాలని కోరారు. కావలి ప్రజల సమస్యలైన సిసిరోడ్లు, తాగునీరు, మురుగుకాలువలు, వీధిలైట్లు పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అధికారులు, కూటమిపార్టీల నాయకులు, కార్యకర్తలతో సమావేశమై సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రతి ఉద్యోగికూడా పేదవాళ్లను ప్రేమించి పేదలకు కావాల్సిన అవసరాలను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులపై ఉందన్నారు. మనందరం కలిసి కావలి ప్రజలను కాపుకాసుకుందామన్నారు. ఈ అయిదేళ్లలో నేను ఎలా పరిపాలించానో నా క్యారెక్టర్ ఏమిటో రాబోయే ఎన్నికల్లో రెండవసారి నన్ను గెలిపించినపుడే నా క్యారెక్టర్ ఏమిటో నాకు అర్ధమవుతుందన్నారు. కావలిలో అవినీతిరహిత పరిపాలనను అందించడమే నా లక్ష్యమన్నారు. నివాసస్థలంకు, ఇళ్ల నిర్మాణానికి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి స్థలం, ఇల్లు వచ్చేలా అధికారులు, నాయకుల సహకారంతో పేదవాడికి మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ వంశీకృష్ణ, మున్సిపల్‌కమీషనర్ శ్రావణ్‌కుమార్,డిఎల్‌డిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ ఈఈ ఎస్.మాధవరావు, కావలిపట్టణ టిడిపి అద్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధానకార్యదర్శి జ్యోతిబాబురావు, కావలి రూరల్ మండల అద్యక్షులు ఆవుల రామకృష్ణ, కావలి నియోజకవర్గంలోని అన్ని మండలాల తహశీల్దారులు, ఎంపిడిఓలు, హౌసింగ్ అధికారులు, సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే టిడిపి లక్ష్యం



**ముత్తుకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఎంపి డిఓ కార్యాలయం ఆవరణంలో ప్రత్యేక గ్రీవెన్స్‌ను నిర్వహించారు. ఈ గ్రీవెన్స్‌కు అర్జీదారులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడూతూ మూడవ సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత సర్వేపల్లి నియోజకవర్గంలో తనకు 2267 అర్జీలు వచ్చాయి. ప్రతి అర్జీని పిజిఆర్‌ఎస్‌లో రిజిస్టర్ చేస్తున్నామని ఈ సమస్యల పరిష్కారం ప్రక్రియను సిఎం కార్యాలయంలో పర్యవేక్షిస్తుందన్నారు. రాష్ట్రంలోని అత్యధిక అర్జీలు, ఫిర్యాదులు సర్వేపల్లి నియోజకవర్గం టాప్ అన్నారు. తర్వాత స్థానంలో ఆత్మకూరు ఉందన్నారు. ముత్తుకూరు ప్రత్యేక గ్రీవెన్స్ తర్వాత సర్వేపల్లి ఎమ్మెల్యే లాగిన్‌లో అర్జీల సంఖ్య 2500 పైగా దాటిందన్నారు. కలెక్టర్‌తో పాటు అధికారులకు వచ్చిన అర్జీలను కలుపుకుంటే సర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి 5333 అర్జీలు వచ్చాయన్నారు. వైసిపి ఐదేళ్ల పాలనలో భూసర్వే ప్రక్రియలో మార్పులు, చేర్పులుతో పాటు జగనన్న కాలనీ పేరుతో అక్రమాలు, ఫ్రీహోల్డ్ పేరుతో మోసాలు వీటన్నింటి ఫలితంగా అర్జీలు, ఫిర్యాదులు కుప్పలు, తెప్పలుగా వస్తున్నాయన్నారు. ఐదేళ్ల వైసిపి హయాంలో సర్వేపల్లి నియోజకవర్గంలో దుర్మార్గపు పాలన జరిగిందనేందుకు వేలాదిగా వస్తున్న ఈ అర్జీలే నిదర్శనమన్నారు. ఇళ్ల స్థలాలు లేవని వందలాది అర్జీలు వస్తున్నాయి. అప్పటి ఎమ్మెల్యే కాకాణి ప్రజా సమస్యలను గాలి కొదిలి దోపిడికి పరిమితమయ్యాడని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు మంజూరు చేయడంతో పాటు అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేయబోతున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి పింఛన్ మంజూరుకు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేశామన్నారు. 150 గజాల ప్రభుత్వ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకున్న వారికి ఎలాంటి అభ్యంతరాలు లేకుండా జీఓ ఎంఎస్ 30 ప్రకారం తహశీల్దార్‌లే పట్టాలు ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. 150 గజాల నుంచి 300 గజాలు అయితే పట్టా మంజూరు అధికారాన్ని ఆర్డీఓకు ఇచ్చారు. 300 నుంచి 500 గజాల స్థలం అయితే కలెక్టర్ పట్టా మంజూరు చేస్తారన్నారు. ముత్తుకూరు ప్రాంతంలో పారిశ్రామికీకరణ, జనాభా, కాలుష్యం పెరిగిన నేపథ్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మత్స్య కళాశాలలో విద్యార్థులకు వసతుల కల్పనకు రూ. 5.95 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లంరెడ్డి రామ్మోహన్ రెడ్డి, ఈదురు రామ్మోహన్ రెడ్డి, బొనిగి ఆనందయ్య, మునికూరు రవికుమార్ రెడ్డి, పల్లంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాచిరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి ఐటి విభాగ నాయకులు తిరుమలశెట్టి సతీష్ నాయుడు, జనసేన నాయకులు సురేష్, పల్లికొండ శీనయ్య, వావిళ్ల జనార్ధన్, మల్లికార్జున యాదవ్, మునిరెడ్డి, సుంకర శ్రీనివాసులు, అక్కయ్యగారి ఏడుకొండలు, షఫీ ఉల్లా, సర్పంచ్ లక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంతగిరి రాఘయ్యను హత్యచేసిన హంతకులను అరెస్టు చేయాలి



**సైదాపురం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** భూ పోరాట యోధు డు, కామ్రేడ్ పంతగిరి రాఘయ్యను హత్య చేసిన హంతకు లను వెంటనే అరెస్టు చేయాలని అఖిలభారత రైతు కూలి సంఘం జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య తెలిపారు. మండల పరిధిలోని తుమ్మల తలుపూరు గ్రామంలోని చావతిప్పలో ఉన్న పంతగిరి రాఘయ్య స్థూపానికి 11వ వర్ధంతి సందర్భంగా అఖిల భారత రైతు కూలి సంఘం ఐఎఫ్‌టీయు యూనియన్ నాయకులు ఆధ్వర్యంలో శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీపీ పోలయ్య మాట్లాడుతూ తుమ్మలతలుపూరు గ్రామంలోని భూస్వాముల ఆక్రమణలో ఉన్న 400 ఎకరాలు, ఫారెస్టు శాఖకు సంబంధించిన 75 ఎకరాలు కనకదుర్గ, ఉమామహేశ్వర మైకా గని ఆక్రమణలో ఉన్న 76 ఎకరాల ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని నిరవధికంగా పెద్ద ఎత్తున కామ్రేడ్ పంతగిరి రాఘయ్య ఆధ్వర్యంలో అప్పట్లో ఉద్యమం నడిచిందన్నారు. ఈ భూములను పేదలకు పంపిణీ కాకుండా చేయాలని, ఉద్యమాన్ని అణిచివేసి మైనింగ్ మాఫియా కనుసన్నల్లో రాఘయ్యను హత్య చేశారని ఆయన తెలిపారు. అయితే నేటి వరకు రాఘయ్యను హత్య చేసిన నిందితులను అరెస్టు చేయలేదని, ఇప్పటికైనా వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటయ్య, వేణయ్య, యశోదమ్మ, ఇంద్రమ్మ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## మాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పెద్దపుడి విజయ్ కుమార్‌కి స్వాగతం పలికిన మాల సంఘాల నేతలు

**నెల్లూరు సిటీ, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :** తొలిసారిగా నెల్లూరు జిల్లాకి విచ్చేసిన మాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ డా. పెద్దపుడి విజయ్ కుమార్ గారు, మాల కార్పొరేషన్ డైరెక్టర్లు పొన్నం యుగేంద్ర, కుమారిలు శనివారం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాల సంఘాల సీనియర్ నేతలు, మాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ దృష్టికి అనేక సమస్యలను వినతి పత్రాలు ద్వారా అందజేయడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయం నందు మాల కుల సంఘాలతో ప్రత్యేక సమావేశమైన డా. పెద్దపుడి విజయ్ కుమార్ డైరెక్టర్లుతో ఐదేండ్ల పండగ వాతావరణం మళ్లీ ఎస్సి కార్పొరేషన్‌లో తలపించడం విశేషమని సీనియర్ దళిత నాయకులు పేర్కొన్నారు. మాల సంఘాల నాయకుల విన్నపాలు విన్న చైర్మన్ వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. అదేవిధంగా కరెంట్ ఆఫీస్ సెంటర్ నందు ఉన్న ఎస్సీ షాపింగ్ కాంప్లెక్స్‌లను, ఆటోనగర్ లో ఉన్న స్థలాలను చైర్మన్ స్వయంగా పరిశీలించి సమగ్ర నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపి తద్వారా అన్ ఎంప్లాయిమెంట్ తగ్గించుటకు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాల మహానాడు సంఘాలు, ఉద్యోగ సంఘాలు, మేధావులు, మహిళా సంఘాలు, విద్యార్థి సంఘాలు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధర ఇవ్వండి

**నెల్లూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త-వైద్యం :** రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం ముందస్తుగా మద్దతు ధరని ప్రకటించి, ధాన్యాన్ని కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి, వంశీధర్‌రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా బీజేపీ నాయకులు, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లా రైతులు ప్రధానంగా పండించే పంట అయిన వరి పంట కోతకు వచ్చే సమయంలో ప్రతికూలమైన వాతావరణ పరిస్థితులు, అకాల వర్షాల కారణంగా ధాన్యం ఆరబోసుకొనేందుకు కళ్ళాలు లేక ధాన్యం నిల్వ చేసుకునేందుకు గోడౌన్లు లేకపోవడంతో రైసుమిల్లర్లు అడిగిన ధరకే ధాన్యం అమ్మవలసి రావడంతో రైతులు తక్కువ ధరకు తమ ధాన్యాన్ని అమ్ముకుని తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ పాలనలో రైతాంగాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేయడం వలన రైతులు నష్టాల ఊబిలో కూరుకోయారు. రైతులకు ప్రభుత్వం సబ్సిడీతో అందించే వ్యవసాయ యంత్ర పరికరాలు, పవర్ స్ప్రెయర్లు, టార్పాలిన్ పట్టలు, జింక్, జిప్సం వంటివి అందజేయకపోవడంతో రైతులు నిరాశతో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని మంత్రి దృష్టిలో ఉంచుకుని, ప్రతి మండలంలో ధాన్యం ఆరబోసుకునే కళ్ళాలు, ధాన్యం నిల్వ చేసుకునే గోడౌన్లు, డ్రయ్యర్లు ఏర్పాటు చేయించి ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ప్రభుత్వ మద్దతు ధరకు తగ్గకుండా రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు అందించే వ్యవసాయ యంత్ర పరికరాలు, పవర్ స్ప్రేయర్లు, తర్పాలిన్ పట్టలు, జింక్, జిప్సం వంటి సూక్ష్మ పోషకాలను వెంటనే రైతులకు అందజేయాల్సిందిగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చేవూరు వినయ్ నారాయణ, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి హర్ష వర్ధన్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే యశ్వంత్ సింఫ్, గడ్డం విజయ్ కుమార్, కిసాన్ సంఘ్ నాయకులు ఆల్తూరు హరి సర్వోత్తమ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు ముక్కు రాధాకృష్ణ, బీజేపీ యువ మోర్చా రాష్ట్ర నాయకుడు లెక్కల రాజశేఖర్‌రెడ్డి, ఓబీసీ మోర్చ జిల్లా నాయకుడు కే.శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు.

## ఈ చెత్త నుంచి సంపద కేంద్రాన్ని ఉపయోగించుకోరా..?






**కోవూరు, ఫిబ్రవరి 22ప్రభాతవార్త :** ఒక వైపు ప్రభుత్వం గ్రామ పంచాయతీలు తమ ఆదాయాన్ని అభివృద్ధి చేసుకునేందుకు వివిధ మార్గాలను అన్వేషించాలని సూచనలిస్తుంది. ఎంతసేపటికీ ఇంటి పన్నులు, కుళాయి పన్నులే కాక పంచాయతీ ఆదాయాన్ని మరింత పెంచే చెత్త నుంచి సంపద కేంద్రాలను ప్రభుత్వం ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేసింది. కేవలం చెత్తను ఉపయోగించి వాటి ద్వారా ఎరువులను తయారు చేసి వాటిని రైతులకు విక్రయించి తమ ఆదాయాన్ని పెంపుదల చేసే అవకాశం ఉన్నా కొన్ని గ్రామాల్లో మాత్రం సర్పంచ్‌లు, పాలకవర్గం తమకెందుకులే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కోవూరు మండలం మోడేగుంట గ్రామ పంచాయతీలో ఐదేళ్ల క్రితం చెత్త నుంచి సంపద కేంద్రాన్ని లక్షలాది రూపాయల వ్యయంతో నిర్మించారు. అయితే అప్పటినుంచి ఈ చెత్త నుంచి సంపద కేంద్రాన్ని ఎరువులు తయారు చేసేలా పాలకవర్గాలు దృష్టిసారించిన దాఖలాలు లేవు. ఫలితంగా ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో లక్షలాది రూపాయలు వ్యయం చేసి నిర్మాణం చేపట్టిన ఈ చెత్త నుంచి సంపద కేంద్రం ఈ ప్రాంతంలో మందులబాబులకు అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఈ చెత్త నుంచి సంపద కేంద్రాన్ని వినియోగంలోకి తెచ్చేలా దృష్టి పెట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ లో ఉత్తమ ర్యాంక్ కు కృషి చేయండి

**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: :** దేశవ్యాప్తంగా ఉన్నత మున్సిపాలిటీల ఎంపికలో భాగంగా స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో ఉత్తమ ర్యాంకు సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమిషనర్ సూర్యతేజ పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటనలో స్వచ్ఛ సర్వేక్షణ్ అభిప్రాయ సేకరణ కోసం నగరంలో ఓట్ ఫర్ వెబ్, ఓట్ ఫర్ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ప్రచారం చేయాలని కమిషనర్ తెలియజేశారు. స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 ప్రారంభానికి అనుగుణంగా, నగరం యొక్క ర్యాంకింగ్‌ను మెరుగుపరచడానికి అవసరమైన లక్ష్యాలను సాధించడంలో నియమించబడిన అధికారులందరూ సమన్వయంతో సహకరించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి సూచించిన ఆదేశాలను ఖచ్చితంగా పాటించాలని కమిషనర్ సూచించారు. నిర్దేశించిన అధికారి, సంబంధిత సచివాలయంలోని కార్యదర్శులందరితో సమర్ధవంతంగా సమన్వయం చేయడం ద్వారా రోజుకు కనీసం 1000 మంది నుంచి అభిప్రాయ సేకరణ జరపాలన్నారు. వార్డు సచివాలయం కార్యదర్శులందరికీ ఈ ప్రక్రియకు సంబంధించిన నిరంతర పర్యవేక్షణ అప్పగించబడుతుందని, వారికి కేటాయించిన లక్ష్యాలు నెరవేరేటట్లు నిర్ధారించుకోవాలని తెలిపారు. 15 రోజుల్లో మొత్తం 10 లక్షల ప్రతిస్పందనలను సాధించాలని, అత్యున్నత స్థాయి నిబద్ధత, సమర్థతతో స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ కార్యక్రమాన్ని కొనసాగించాలని సూచించారు. ఈ సూచనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులందరినీ కమిషనర్ ఆదేశించారు. కార్యాచరణ వివరాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్ కార్యక్రమం కార్యాచరణలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందాలని సూచించారు.

## బుచ్చి పట్టణానికి 20 రేషన్ షాపులు మంజూరు చేయండి - చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా



**బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త** పట్టణా జనబా అవసరాలకు సరిపడా రేషన్‌షాపులు లేవని వార్డుకు ఒకటి చొప్పున బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీకి 20 రేషన్‌షాపులు మంజూరు చేయాలని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ సివిల్ సప్లయిస్ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి తీసుకొని వెళ్లారు. ఈసందర్భంగా ఆమె మంత్రికి వినతి పత్రం సమర్పించారు. బుచ్చి పట్టణం నగర పంచాయితీ అయినందున శివారు ప్రాంతాలు కలిశాయని పట్టణ జనాభా 40 వేలు పైన దాటిందని ఆమె మంత్రికి దృష్టికి తీసుకొని వచ్చారు. ప్రస్తుతం 8 రేషన్‌షాపులు ఉన్నాయని,20 రేషన్‌షాపులు మంజూరు చేస్తే ప్రజలకు వసతిగా ఉంటుందని ఆమె మంత్రికి విన్నవించారు.

## ఆర్ పి ఐ పార్టీలో చేరిన బిజెపి నాయకులు



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ లో వద్ద ఉన్న ఆర్ పి ఐ పార్టీ జిల్లా కార్యాలయం నందు ఉమ్మడి నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఎస్ కే మాబు ఆధ్వర్యంలో శనివారం బిజెపి మీడియా విభాగానికి సబందించిన దాసరి కమలాకర్ ఆర్ పి ఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా అధ్యక్షులు మాబు మాట్లాడుతూ దాసరి కమలాకర్ బిజెపిని వీడి మా ఆర్ పి ఐ పార్టీలో చేరడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. బిజెపిలో దళిత ముస్లిం బహుజనులకు రాజకీయంగా అధిక ప్రాధాన్యత ఉండదని , అలాగే వారికి కీలక పదవులు ఇవ్వరని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దళిత ముస్లింలను శత్రువుగా చూసే పార్టీ ఏదైనా ఉందంటే అది బిజెపి పార్టీ అని విమర్శించారు.మా ఆర్ పి ఐ పార్టీ లో కుల , మత భేదాలు ఉండవని ,అన్ని రకాల , వర్గాల వారిని సమన్యాయంగా చూస్తామని చెప్పారు.అనంతరం దాసరి కమలాకర్ మాట్లాడుతూ దళితులను బిజెపిలో చాలా చిన్న చూపుతో చూడడం , దళితులమైన మమ్మలను ఇతర సామాజిక వర్గాల మీద విద్వేషాలకు ప్రేరేపించడం తప్ప రాజకీయంగా ఎదుగుదల లేకపోవడాన్ని గమనించిన నేను బాబా సాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ఆర్ పి ఐ పార్టీలో చేరానని ఆయన వివరించారు. పార్టీలో ఒక కార్యకర్తలారా పనిచేసే ప్రజా సమస్యలపై పరిష్కారానికి నావంతు కృషి చేస్తానని నన్ను నా మిత్ర బృందాన్ని పార్టీలోకి ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు మాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తాటిపర్తి ప్రభాకర్ పట్టపు రంగారావు ముసలి జయరాజు సీనియర్ సిటిజెన్ కన్వీనర్ నిమ్మల సుబ్బయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రేపు కార్పొరేషన్ లో బిసి , కాపు,ఈ బిసి, సబ్సిడీ లోన్ల దరఖాస్తుల స్వీకారణ



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ డివిజన్ల నుండి కార్పొరేషన్ ల బిసి , కాపు,ఈ బిసి, సబ్సిడీ లోన్ల కొరకు దరఖాస్తు చేసుకొన్న దరఖాస్తుదారులు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనరు ఆధ్వర్యములో కార్పొరేషన్ కార్యాలయ ప్రాంగణము 24.02.2025 (సోమవారము) ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో ఆడిషనల్ కమిషనర్ వై. ఓ.నందన్ తెలియజేశారు. దరఖాస్తు చేసుకొన్న దరఖాస్తుదారులు తేది.24.02.2025న సోమవారము ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపు నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయ ప్రాంగణము నందు జరుగు ఇంటర్వ్యూలకు హాజరై దరఖాస్తులు సమర్పించవలసినదిగా కోరారు. దరఖాస్తుదారులు ఇంటర్వ్యూలకు వచ్చేటప్పుడులోన్ అప్లికేషను,ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్‌బుక్, రైస్‌కార్డు, కుల,ఆదాయ దృవీకరణ పత్రములతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని పేర్కొన్నారు.

## శివాలయంలో వేమిరెడ్డి ప్రత్యేక పూజలు



**నెల్లూరు,ఫిబ్రవరి22 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక 16వ డివిజన్ జగదీష్ నగర్‌లోని శ్రీ లక్ష్మీ గణపతి, శారదాదేవీ సమేత శివ పార్వతుల ఆలయాన్ని శనివారం నారాయణ విద్యాసంస్థల జీఎం, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చక స్వాములు వేమిరెడ్డికి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఈనెల 26న మహాశివరాత్రిని పురస్కరించుకుని స్థానిక కార్పొరేటర్ వేనాటి శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలను సంబందించిన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విబిఆర్ మాట్లాడుతు శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వచ్చే భక్తులకు ఆయల నిర్వాహకులు అన్నీ ఏర్పాట్లు కల్పించటం జరిగిందన్నారు. భక్తులు అందరూ పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమలో 15,16 డివిజన్స్‌కు చెందిన నాయకులు ,కార్యకర్తలు , ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి



**నెల్లూరు,ఫిబ్రవరి22 ప్రభాతవార్త-విద్య :** మార్చి 1నుండి జిల్లా వ్యాప్తంగా 79 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించనున్న ఇంటర్ విద్యార్దుల పబ్లిక్ పరీక్షలను నిబంధనల మేరకు పకడ్బందీగా నిర్వ హించాలని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి(ఆర్ఐఓ) డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం నగరంలోని స్థానిక డికె జూనియర్ కళాశాలలో చీఫ్,అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులు,కస్టోడియన్లు శిక్షణా తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఈ పరీక్షల్లో ప్రదమ సంవత్సరం విద్యార్దులు 28176మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్దులు 25024మంది హాజరు కానున్నారని వీరు ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అవసరమైన అన్నీ సదుపాయాలను కల్పించాలన్నారు. పరీక్షల నిర్వహణ సజావుగా సాగేందుకు 4ఫ్లైయింగ్‌స్క్వాడ్, 5 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. వారితో పాటూ జిల్లా పరీక్షల కమిటీ నిర్వాహకులు ఎప్పటికప్పుడు నిర్వహణను పరిశీలించటం జరుగుతుందన్నారు. విద్యార్దులు వారి వారి సమస్యలను తెలిపేందుకు కంట్రోల్ రూం నెంబర్ 0861-2320312 కు కాల్ చేయ్యాలన్నారు. ఎటువంటి అవకతవకలను ఆస్కారం లేకుండా అన్నీ చర్యలు తీసుకోవాలని, ఇతర శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అనంతరం అధికారులకు పరీక్షా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరీక్షల కమిటీ సభ్యులు దీన్‌దయాళ్, వేణుగోపాల్, కొండయ్య, రాఘువయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇస్తిమాలో ప్రత్యేక ప్రార్ధనలు చేసిన ఇంతియాజ్



**నెల్లూరు,ఫిబ్రవరి22 ప్రభాతవార్త-విద్య :** కొడవలూరు మండలం న్రాజుపా లెంలో నిర్వహించిన ఇస్తిమాలో మాదీ నావాచ్స్ అధినేత, డాక్టర్ లయన్ , ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ షేక్.ఇంతియాజ్ పాల్గొని అక్కడకు వచ్చిన ముస్లీం సోదరులకు ఏర్పాటుచేసి సౌకర్యాలను పరిశీలించారు. బోజన, వసతి సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. నెల్లూరు కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, 42,43 డివిజన్స్‌ల తెలుగుదేశం నాయకులు జాకీర్, కోవూరు నాయకులు ముజఫర్,జహంగీర్, జమీర్, మసూద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి లోకి చెముడుగుంట సర్పంచ్



**వెంకటాచలం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** వెంకటా చలం మండలంలోని చెముడుగుంట గ్రామా నికి చెందిన సర్పంచ్ పాముల రమణమ్మ, వార్డ్ సభ్యులు కుంకాల దశరథ నాగేంద్ర ప్రసాద్ నాయకత్వంలో కుంచె రమేష్ ఆధ్వర్యంలో సోమిరెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచుకున్నారు దాదాపు 20 కుటుంబాలు టిడిపి పార్టీలో చేరారు.సర్పంచికి సోమిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఇటీవల ఎన్నికల్లో సోమిరడ్డి మాట్లాడుతూ చముడుగుంట ప్రజలు నాకు మంచి మెజార్టీ ఇచ్చారని.చముడుగుంట గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు.అందరూ సమిష్టిగా పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కుంకాల శ్రీనివాసులు, దొడ్ల అశోక్, మధురెడ్డి, బయ్యా శివకుమార్, ఉక్కాల వినోద్, సుధాకర్, నారాయణ, ఫయాజ్, కుమార్, గుర్రం ప్రసాద్ తదితరులు

## మద్దతు ధర తగ్గకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి



**బుచ్చి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :** ప్రభుత్వ మద్దతు ధర తగ్గకుండా దాన్యాన్ని కోనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లయ్ శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్‌ని బిజెపి కిసాన్ మోర్చ జిల్లా నాయకులు చేవూరు వినయ్‌నారాయణ కోరారు.అలాగే ప్రతి మండలంలో ధాన్యం ఆరబోసుకునే కళ్యాలు,ధాన్యం నిలువ చేసేందుకు గోడౌన్లు డ్రయర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా అద్యక్షులు శీపారెడ్డి, హర్షవర్దన్‌రెడ్డి, యశ్వంత్ సింగ్,గడ్డం విజయ్‌కుమార్, కిసాన్ సంఘనాయకులు ఆల్తూరు హరిసర్వోత్తమ రెడ్డి,ఓబిసి మోర్చ రాష్ట్ర నాయకుడు ముక్కు రాధాకృష్ణ, బిజెపి యువమోర్చ రాష్ట్ర నాయకుడు లెక్కడల రాజశేఖర్‌రెడ్డి, ఓబిసి మోర్చా జిల్లానాయకుడు కె .శ్రీనివాస్‌యాదవ్, తదితరులు పాల్గోన్నారు.

## వి సీను అభినందించిన బీస్ అధ్యక్షులు



**వెంకటాచలం, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త:** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ నూతన విసిగా బాధ్యతలు స్వీకరించిన అల్లం శ్రీనివాసరావును జిల్లా బీస్ అధ్యక్షులు అనిల్ కుమార్, కార్య దర్శి చక్రధర్, ఉప అధ్యక్షులు మునిశేఖర్, వెంకటే శ్వరరావు రమణ అభినందించి, శాలువాతో సన్మానించారు.